
తాత తాతల నాటి కథలను తవ్వితీసిన ప్రఖ్యాత చరిత్రవేత్త

దిగవల్లి వేంకట శివరావు



ట్రావర్నియర్ ప్రసిద్ధుడైన వజ్రాల దొంగ. ఫ్రెంచి దేశస్థుడు. వర్తకుడు. ప్రపంచ పర్యాటకుడు. బర్మాలో పగన్ అనేచోట ఉన్న సీతారాముల దివ్యమందిరంనుంచి అపురూపమైన ఒక వజ్రం దొంగిలించాడతడు. అది వేల సంవత్సరాలుగా ఆ దేవాలయాన్ని దీప్తిమంతం చేస్తూ ఉండేది. ఆ తరవాత అది చాలా చేతులు మారింది. ఆ వజ్రాన్ని తాకిన వాళ్లందరూ సర్వనాశనం అయిపోయారు.

శ్రీరంగపట్నం పాలించిన మైసూరు సుల్తానులు హైదర్ అలీ, టిప్పూ హిందూ దేవాలయాల పట్లా, దేవతల పట్లా భక్తిప్రపత్తులు కనబరచేవారు. యుద్ధాలు వచ్చినప్పుడు జపతపాలూ, హోమాలూ చేయించేవారు.

ముఖాముఖీ

వాళ్లు దేవాలయాలకు చేసిన దానధర్మాల సనదులు ఇప్పటికీ ఉన్నాయి.

దిగవల్లి వేంకట శివరావుగారి 'కథలూ—గాథలూ' నాలుగు సంపుటాలు చదివితే గనిలోనుంచి తీసిన వజ్ర వైడూర్యాలలాంటి ఇలాంటి కథలెన్నో దొరుకుతాయి.

అర్ధ శతాబ్దికి పైగా తెలుగునాట ప్రామాణికులైన చరిత్ర పరిశోధకులుగా ప్రఖ్యాతి పొందినవారు శ్రీ శివరావుగారు.

హృత్కవిలె

పంథొమ్మిదవ శతాబ్దపు తెలుగుదేశ చరిత్ర ఆయనకు కరతలామలకం. అందుకు సంబంధించిన ఏ వ్యాజ్యమైనాసరే వారు ఏకాలాన్న పుచ్చుకోగలరు. ఉచితంగా సలహా అందించగల ఉదార స్వభావులు. అందును గురించిన ఏ తప్పులు అయినా ఆయన విప్పి చెప్పగలరు. ఆనాటి సాహిత్యం, చరిత్ర, రాజకీయ వ్యవస్థ, విద్యాభివృద్ధి, న్యాయస్థానాల నైనాలు, సామాజిక పరిస్థితులు, జనజీవనం—ఇవన్నీ శివరావుగారి హృత్కవిలె. చరిత్ర పరిశోధన రంగంలో అభిరుచి ఉన్నవారంతా—ముఖ్యంగా యువకులు—సమన్వయ దృక్పథమూ, సత్యదీక్షా, అవిరళ పరిశ్రమా అనేవి వారి దగ్గర నేర్చుకోవలసిన మేలి గుణాలు. వారి వృత్తి న్యాయవాదిత్వమే అయినా ప్రవృత్తి చరిత్ర పరిశోధనాభిముఖం.

భారతదేశంలో బ్రిటిషు పరిపాలనకు సంబంధించి శివరావుగారు సంపాదించిన చారిత్రకాధారాలూ, సేకరించిన గ్రంథాలూ, అధ్యయనం చేసిన ఆకరాల దృష్ట్యా మరే తెలుగు చరిత్రకారుడూ వీరికి సాటి రాడనడం సాహసం కాదేమో. మొదటిసారిగా మనం వారిని కలుసుకొన్నప్పుడు వారిని చూచి మాటాడినప్పుడూ ఏదైనా జిజ్ఞాస ప్రకటించినప్పుడు ఆయన సులభ ప్రాప్యుడు కాడనే అనిపిస్తుంది. కాని 'ఆది కొంచెము తరువాత నధికమగుచు'—అనే సూక్తి ఆయన పట్ల అన్వర్థకం. నిజమైన ఆసక్తితో, తెలుసుకోవాలన్న తపనతో, దీక్షతో, చరిత్ర ప్రియులతో, సత్యానురక్తి ఉండి వారి చెంత చేరితే వారి మన్నన, సౌహార్దం, సౌమనస్యం ఎవరికైనా అనుభూతం అవుతాయి. ఆర్జవంతో కూడిన అభిలాషను ప్రకటిస్తే చాలు వారి సహాయం లభిస్తుంది.

మైందని విశ్వనాథ అన్నారు. ఈ నవలను శివరావుగారికే అంకితం ఇచ్చారు.

ఏనుగుల వీరాస్వామయ్య శివరావుగారి తిస్కవరీ కాకపోవచ్చు. ఆ విషయం కాశీయాత్రా చరిత్ర చూచిన వాళ్లంతా తెలుసుకోగలరు. అయినా ఏనుగుల వీరాస్వామయ్యగారి పేరుతోనూ, కాశీయాత్రా చరిత్రతోనూ దిగవల్లి వారికి అవినాభావ సంబంధమే ఉంది. తొలిసారి వీరాస్వామయ్య ఉనికిని లోకానికి వెల్లడించింది గిడుగు రామమూర్తి పంతులు గారే అయినా శివరావుగారెంతో పరిశ్రమించి, ఎన్నో వివరాలు సంపాదించి, విపులమైన నోట్సుతో, వ్యాఖ్యానాలతో విలువైన పీఠికతో కాశీయాత్రా చరిత్ర ప్రచురించారు.

శివరావుగారు సిసలైన నిర్మాణ కార్యకర్త. పటాటోపాలకూ, ఆడంబరాలకూ ఆయన ఏనాడూ పోలేదు. పేరు ప్రతిష్ఠలకోసం పాకులాడలేదు. అర్ధ శతాబ్ది క్రితం స్వాతంత్ర్య సమరంలో శివరావుగారు నిర్వహించిన పాత్రను ఆచార్యరంగా వంటి ప్రముఖులు ప్రస్తుతించారు. వేలూరి శివరామ శాస్త్రిగారు, వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వంటి ఉద్దండ పండితులు శివరావుగారి చరిత్ర రచనలోని సొగసులను మెచ్చుకున్నారు. మల్లంపల్లి సోమశేఖర శర్మగారి వంటి చారిత్రకులు ఆధునిక చరిత్ర రచయితలలో శివరావుగారికి పెద్ద పీటనే వేశారు.

జాతీయాభిమానం, దేశభక్తి, సంప్రదాయానురక్తి, ధర్మం పట్ల ఆసక్తి దిగవల్లివారి రచనలకు జీవశక్తి. అట్లా అని వారు సంస్కరణ విరోధి అనుకోకూడదు.

'మంచి గతమున కొంచెమేనోయ్' అనే దానిని ఒక నినాదంగా చేసి గొంతు చించుకొనేవారిని వారు నిరసించ డానికి వెనుకాడరు. దేశకాల పాత్రల వివేచన ఉండాలి. జాతీయాదర్శాల పట్ల గౌరవం ఉండాలి. సంప్రదాయంలోని మేలిమిని గ్రహించగలిగి, సంస్కరణ తత్పరత్వం కలిగి ఉండాలి—అనేవి వారి ఆశయాలుగా మనం గ్రహించవచ్చు.

శివరావుగారనగానే 'కథలు—గాథలు' వినబడతాయి. కనబడతాయి. సులభమైన ఆకర్షకమైన రుచ్యమైన శైలితో సంవిధానంతో కుతూహలాన్ని రేకెత్తించే సన్నివేశాలతో ఈ 'కథలు — గాథలు' వారు పత్రికలలో ప్రచురించారు. ఆటు తరవాత వాటిని నాలుగు సంపుటాలుగా కూడా ప్రచురించారు. ప్రజా ప్రభుత్వం, మన పోలీసు వ్యవస్థ, విజయవాడ న్యాయవాది సంఘ చరిత్ర, సన్యాసుల స్వాతంత్ర్య సమరాలు మొదలైన పుస్తకాలు వీరివి వెలువడ్డవి. 'విస్మృతాంధ్రము-విశాలాంధ్రము' అనే పుస్తకంలో సమగ్రాంధ్ర చరిత్ర నిర్మాణానికి ఉపకరించే సామగ్రిని కూర్చారు.

చిన్ననాటి ప్రభావం

అసలు మీకు చరిత్ర పరిశోధన పట్ల ఈవిధమైన ఆసక్తి, అభిలాష ఎట్లా కలిగింది. ఎప్పుడు కలిగింది అంటే వారంటారూ.

"గ్రాహకం తెలుస్తున్న వయస్సులో వ్యక్తిత్వం రూపరేఖలు దిద్దుకొంటున్న కాలంలో నా చుట్టూ ఉన్న వాతావరణం నన్ను జాతీయాభిమాన పూరితుణ్ణి చేసింది. ముందు హితకారిణి పాఠశాల అనే పేరున ఉండి తరవాత వీరేశలింగాస్తికోన్నత పాఠశాలగా ప్రసిద్ధమైన విద్యాల[illegible] 1912 [illegible] 1916 [illegible]

దిగవల్లి వేంకట శివరావు

౩

ట్రావర్నీర్ ప్రసిద్ధుడైన వజ్రాల దొంగ. ఫ్రెంచి దేశస్థుడు. వర్తకుడు. ప్రపంచ పర్యాటకుడు. బర్మాలో పగన్ అనేచోట ఉన్న సీతారాముల దివ్యమందిరంనుంచి అపురూపమైన ఒక వజ్రం దొంగిలించాడతడు. అది వేల సంవత్సరాలుగా ఆ దేవాలయాన్ని దీప్తిమంతం చేస్తూ ఉండేది. ఆ తరవాత అది చాలా చేతులు మారింది. ఆ వజ్రాన్ని తాకిన వాళ్ళందరూ సర్వనాశనం అయిపోయారు.

శ్రీరంగపట్నం పాలించిన మైసూరు సుల్తానులు హైదర్ ఆలీ, టిప్పూ హిందూ దేవాలయాల పట్ల, దేవతల పట్ల భక్తిప్రపత్తులు కనబరచేవారు. యుద్ధాలు వచ్చినప్పుడు జపతపాలూ, హోమాలూ చేయించేవారు.

ముఖాముఖీ

వాళ్ళు దేవాలయాలకు చేసిన దానధర్మాల సనదులు ఇప్పటికీ ఉన్నాయి.

దిగవల్లి వేంకట శివరావుగారి 'కథలూ—గాథలూ' నాలుగు సంపుటాలు చదివితే గనిలోనుంచి తీసిన వజ్ర వైడూర్యాలలాంటి ఇలాంటి కథలెన్నో దొరుకుతాయి.

అర్ధ శతాబ్దికి పైగా తెలుగునాట ప్రామాణికులైన చరిత్ర పరిశోధకులుగా ప్రఖ్యాతి పొందినవారు శ్రీ శివరావుగారు.

హ్యాత్కవిలె

పంతొమ్మిదవ శతాబ్దపు తెలుగుదేశ చరిత్ర ఆయనకు కరతలామలకం. అందుకు సంబంధించిన ఏ వ్యాఖ్యనైనాసరే వారు ఏకాలాన్న పుచ్చుకోగలరు. ఉచితంగా సలహా అందించగల ఉదార స్వభావులు. అందును గురించిన ఏ తప్పులు అయినా ఆయన విప్పి చెప్పగలరు. ఆనాటి సాహిత్యం, చరిత్ర, రాజకీయ వ్యవస్థ, విద్యాభివృద్ధి, న్యాయస్థానాల వైనాలు, సామాజిక పరిస్థితులు, జనజీవనం—ఇవన్నీ శివరావుగారి హ్యాత్కవిలె. చరిత్ర పరిశోధన రంగంలో అభిరుచి ఉన్నవారంతా—ముఖ్యంగా యువకులు—సమన్వయ దృక్పథమూ, సత్యదీక్షా, అవిరళ పరిశ్రమా అనేవి వారి దగ్గర నేర్చుకోవలసిన మేలి గుణాలు. వారి వృత్తి న్యాయవాదిత్వమే అయినా ప్రవృత్తి చరిత్ర పరిశోధనాభిముఖం.

భారతదేశంలో బ్రిటిషు పరిపాలనకు సంబంధించి శివరావుగారు సంపాదించిన చారిత్రకాధారాలూ, సేకరించిన గ్రంథాలూ, అధ్యయనం చేసిన ఆకరాల దృష్ట్యా మరే తెలుగు చరిత్రకారుడూ వీరికి సాటి రాడనడం సాహసం కాదేమో. మొదటిసారిగా మనం వారిని కలుసుకొన్నప్పుడు వారిని చూచి మాటాడినప్పుడూ ఏదైనా జిజ్ఞాస ప్రకటించినప్పుడు ఆయన సులభ ప్రాప్యుడు కాడనే అనిపిస్తుంది. కాని 'ఆది కొంచెము తరువాత నధికమగుచు'—అనే సూక్తి ఆయన పట్ల అన్వర్థకం. నిజమైన ఆసక్తితో, తెలుసుకోవాలన్న తపనతో, దీక్షతో, చరిత్ర ప్రియతా, సత్యానురక్తి ఉండి వారి చెంత చేరితే వారి మన్నన, సౌహార్దం, సౌమనస్యం ఎవరికైనా అనుభూతం అవుతాయి. ఆర్జవంతో కూడిన అభిలాషను ప్రకటిస్తే చాలు వారి సహాయం లభిస్తుంది.

తాత తాతల నాటి కథలు

'లేత బుర్రలు కొక్కిరిస్తే ఆతగాళ్ళతో ఏమిగాని తాతతాతల నాటి కథలను తవ్వి పోస్తానోయ్' అని ధీమాగా పలికిన విశ్వనాథవారు శివరావుగారి చరిత్రవేతృత్వాన్ని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. దిగవల్లి వారి '1857 పూర్వ రంగాలు' తమకు ప్రేరణ కలగజేసి ప్రళయనాయుడు అనే నవల వ్రాయడానికి కారణమైందని విశ్వనాథ అన్నారు. ఈ నవలను శివరావుగారికే అంకితం ఇచ్చారు.

ఏనుగుల వీరాస్వామయ్య శివరావుగారి పిన్నవరీ కాకపోవచ్చు. ఆ విషయం కాశీయాత్రా చరిత్ర చూచిన వాళ్ళంతా తెలుసుకోగలరు. అయినా ఏనుగుల వీరాస్వామయ్యగారి పేరుతోనూ, కాశీయాత్రా చరిత్రతోనూ దిగవల్లి వారికి అవినాభావ సంబంధమే ఉంది. తొలిసారి వీరాస్వామయ్య ఉనికిని లోకానికి వెల్లడించింది గిడుగు రామమూర్తి పంతులు గారే అయినా శివరావుగారెంతో పరిశ్రమించి, ఎన్నో వివరాలు సంపాదించి, విపులమైన నోట్సుతో, వ్యాఖ్యానాలతో విలువైన పీఠికతో కాశీయాత్రా చరిత్ర ప్రచురించారు.

శివరావుగారు సిసలైన నిర్మాణ కార్యకర్త. పటాటోపాలకూ, ఆడంబరాలకూ ఆయన ఏనాడూ పోలేదు. పేరు ప్రతిష్ఠలకోసం పాకులాడలేదు. అర్ధ శతాబ్ది క్రితం స్వాతంత్ర్య సమరంలో శివరావుగారు నిర్వహించిన పాత్రను ఆచార్యరంగా వంటి ప్రముఖులు ప్రస్తుతించారు. వేలూరి శివరామ శాస్త్రిగారు, వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వంటి ఉద్దండ పండితులు శివరావుగారి చరిత్ర రచనలోని సొగసులను మెచ్చుకున్నారు. మల్లంపల్లి సోమశేఖర శర్మగారి వంటి చారిత్రకులు ఆధునిక చరిత్ర రచయితలలో శివరావుగారికి పెద్ద పీటనే వేశారు.

జాతీయాభిమానం, దేశభక్తి, సంప్రదాయానురక్తి, ధర్మం పట్ల ఆసక్తి దిగవల్లివారి రచనలకు జీవశక్తి. అట్లా అని వారు సంస్కరణ విరోధి అనుకోకూడదు.


'మంచి గతమున కొంచెమేనోయ్' అనే దానిని ఒక వినాదంగా చేసి గొంతు చించుకొనేవారిని వారు నిరసించడానికి వెనుకాడరు. దేశకాల పాత్రల వివేచన ఉండాలి. జాతీయాదర్శాల పట్ల గౌరవం ఉండాలి. సంప్రదాయంలోని మేలిమిని గ్రహించగలిగి, సంస్కరణ తత్పరత్వం కలిగి ఉండాలి—అనేవి వారి ఆశయాలుగా మనం గ్రహించవచ్చు.

శివరావుగారనగానే 'కథలు—గాథలు' వినబడతాయి. కనబడతాయి. సులభమైన ఆకర్షకమైన రుచ్యమైన శైలితో సంవిధానంతో కుతూహలాన్ని రేకెత్తించే సన్నివేశాలతో ఈ 'కథలు — గాథలు' వారు పత్రికలలో ప్రచురించారు. ఆటు తరవాత వాటిని నాలుగు సంపుటాలుగా కూడా ప్రచురించారు. ప్రజా ప్రభుత్వం, మన పోలీసు వ్యవస్థ, విజయవాడ న్యాయవాది సంఘ చరిత్ర, సన్యాసుల స్వాతంత్ర్య సమరాలు మొదలైన పుస్తకాలు వీరివి వెలువడ్డవి. 'విస్మృతాంధ్రము—విశాలాంధ్రము' అనే పుస్తకంలో సమగ్రాంధ్ర చరిత్ర నిర్మాణానికి ఉపకరించే సామగ్రిని కూర్చారు.

చిన్ననాటి ప్రభావం

అసలు మీకు చరిత్ర పరిశోధన పట్ల ఈవిధమైన ఆసక్తి, అభిలాషా ఎట్లా కలిగింది. ఎప్పుడు కలిగింది అంటే వారంటారూ.

"గ్రాహకం తెలుస్తున్న వయస్సులో వ్యక్తిత్వం రూపరేఖలు దిద్దుకొంటున్న కాలంలో నా చుట్టూ ఉన్న వాతావరణం నన్ను జాతీయాభిమాన పూరితుణ్ణి చేసింది. ముందు హితకారిణీ పాఠశాల అనే పేరున ఉండి తరవాత వీరేశలింగాస్తికోన్నత పాఠశాలగా ప్రసిద్ధమైన విద్యాలయంలో నేను 1910 నుంచి 1916 దాకా చదువు



కున్నాను. నేను స్కూల్లో ఫస్టుఫారంలో చేరేనాటికే వందేమాతరం ఉద్యమంలో ఒళ్ళు పులకింపజేసే వీరావేశం ఉప్పొంగజేసే సంఘటన లెన్నో జరిగాయి. ఎక్కడచూచినా వందేమాతరం పంచాక్షర జపమే. హరిసర్వోత్తమరావు విద్యార్థుల మనస్సులో స్వాతంత్ర్య విప్లవ భావాలు అంకురింప జేశారు. పాటంతా పూర్తిగా జ్ఞాపకంలేదు కాని నా చిన్నతనంలో ఆడపిల్లలు 'వందేమాతరమంచు నేడూ వార్త యొక్కటి పుట్టెనే విపిన చంద్రపాలు చేత విత్తనము నాటించెనే' అని పాడుతుండేవాళ్ళు. 'వందే వందే సదా స్వదేశమాతరం, సదయ హృదయ జనని నీకు చక్క మ్రొక్కెదం' అనేది చెక్క భజన బాణీ. 'వందేమాతరం' అని ఒక జట్టు నినదిస్తే మరొక జట్టు 'మనదే రాజ్యం' అని నినదించేవాళ్ళం. ఇది ఆరోజుల్లో ఒక క్రీడా విశేషంగా, కౌమార వినోదంగా మనసులుప్పొంగజేసేది. రాజమహేంద్రవరంలో మేము కాపురం ఉన్న వారింట్లో ఒక మైనా గోరువంక కూడా ఈ పిల్లల పాటలు నేర్చుకొని పలుకుతూ ఉండేది. ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ వీథిలో పోతూ తత్తరపాటుతో లోపలికి వచ్చి ఎవరిలా వందేమాతరం అని నినాదం చేస్తున్నారు? అని అడిగాడు. ఇంట్లోవారు ఆ మైనాను చూపించారు. 1916 లో నేను స్కూలు ఫైనల్ అయ్యేసరికి భారత దేశంలో జాతీయ పునరుజ్జీవనోద్యమం ముమ్మరంగా సాగుతూ ఉన్నది. జాతి గౌరవాన్ని ఎన్ని త్యాగాలు చేసి అయినా నిలబెట్టుకోవాలని ప్రబుద్ధ భారతం కృత నిశ్చయమైంది.

"చరిత్ర పూర్తిగా తెలిసినవాటి నుంచీ తెలుగు దేశంలో రాజమహేంద్రవరం ఒక సంస్కృతి కేంద్రం గానే ఉంటూ వచ్చింది. ఆధునికకాలంలో వీరేశలింగం, వడ్డాది సుబ్బారాయుడు, వావిలాల వాసుదేవ శాస్త్రి అనే కవిత్రయానికి అది నివాస స్థానం. మహామహు లెందరికో కార్యక్షేత్రం. ఎప్పుడూ నాటకాలూ, సాహిత్య సభలూ, రాజకీయ సమావేశాలూ జరుగుతూనే ఉండేవి. అఖండ గోదావరి విస్తృతమైన గాథ లెన్నిటినో విని పించేది. ఆ నది ఒడ్డున కూర్చుంటే గంటలు నిమిషాలుగా గడిచిపోయేవి. ప్రకృతి సౌందర్య విరాజితమైన వాతావరణం ప్రేరణ కలిగించి మనసు వికసింపచేస్తుంది. సంగీత సాహిత్యాల పట్ల, లలిత కళల పట్ల ఏమాత్రం ఆసక్తి ఉన్నా వేరే చెప్పాలా?

కాలేజీ ప్రిన్సిపాల్ ఆస్వాల్డ్ కూల్డ్రే విద్యార్థుల మానసిక వికాసానికి మరింత దోహదం కలిగించేవారు. [illegible] గజవల్లి రామచంద్రరావుగారు ప్రధానోపాధ్యాయులు. వీరు ఆ రోజుల్లోనే ఎం. ఏ. కూడానూ. ఆయన పాఠం వినడం ఒక దివ్యానుభూతి. ఆ రోజుల్లో 'బ్రిటిషు మహాసామ్రాజ్య పౌరులు' అని ఒక చరిత్ర పాఠ్య పుస్తకం ఆయన పాఠం చెప్పేవారు. ఈ పాఠం చెబుతూ ఆయన ఎన్నెన్ని విషయాలో బోధించేవారు. పరాధీన భారతదేశ దైన్యమూ, బ్రిటిషువారి కుట్రలూ అన్నీ కళ్ళకు కట్టేవి. చిన్నతనంలో వీరేశలింగం గారిని సన్నిహితంగా చూశాను. చిలకమర్తి, వడ్డాది సుబ్బారాయుడు గార్లతో బాగా పరిచయం.

"కొత్తగా భవన ప్రవేశ మహోత్సవ సందర్భంలో 'హిందుమత సభ' అనే వీరేశలింగం గారి ప్రహసనం [కాలే]జీ విద్యార్థులు ప్రదర్శించారు. అందులో రామానుజా చార్యుల వారి మతవేషం నాది. ఒక పాట కూడా అల్లాను. ఆ రోజు వీరేశలింగంగారు నా వాచికం, ఆంగికం, హావ భావాలూ చూచి విరగబడి నవ్వారు. సభల్లో ప్రార్థన పద్యాలు చదవడం నావంతే. భక్తచింతామణిలోంచి నాలుగు పద్యాలు ఎత్తుకొని చదివేవాళ్ళి. రాజమండ్రి నివాసంలోనే ఏదో గొప్ప ప్రభావం ఉందనుకుంటాను.

"ఆ వాతావరణం ప్రభావంవల్లనే నేను రచయితను అయి ఉంటాను. అయితే అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ కూడా నా అభిమాన విషయం చరిత్ర పరిశోధనమే. నేను చరిత్ర రచయితనే ప్రధానంగా."

లుప్తమవుతున్న ఆధారాలు

నేటి పరిశోధకులను గురించీ, విశ్వ విద్యాలయాల చరిత్ర శాఖలను గురించీ, ప్రభుత్వ ప్రభుత్వేతర సాహిత్య, సాంస్కృతిక, పురాచరిత్ర, విజ్ఞాన శాస్త్ర సంస్థల తీరుతెన్నులను గురించీ మీ అభిప్రాయం ఏమిటని అడిగితే వారు చాలా అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఉత్తేజంగా అంతా బాగానే ఉంది అని అననే అనరు. "నేడు ముఖ్యంగా సరైన విమర్శనం లేదు. ఆకాశానికెత్తడం లేదా అధః పాతాళానికి తొక్కడం అంతేకాని వివేచనతో కూడిన విమర్శ కనిపించదు. ప్రాచీన భారతీయ సాంఘిక వ్యవస్థను గురించి తెలుసు కోవడానికి జరగవలసినంత కృషి జరగలేదు. పందొమ్మిదో శతాబ్దికి సంబంధించి చారిత్రక విశేషాలూ, ఆధారాలూ ఎన్నో లభిస్తున్నాయి. అవి క్రమక్రమంగా మాయమై పోతున్నాయి. నా దగ్గరకు వచ్చిన వాళ్ళందరికీ నేను ఈ హెచ్చరిక పదే పదే చేస్తున్నాను. కాని పట్టించుకొనే వారు? కొంతలో కొంత శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం బ్రౌన్ పరిశోధనవిభాగమూ, రాష్ట్ర ప్రభుత్వ పురాతత్త్వ విజ్ఞానశాఖా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని నా అభిప్రాయం. పురాతత్త్వ విజ్ఞాన శాఖాధిపతి మంచి కృషి చేస్తున్నారు. ఈ రంగంలో మంచి అవగాహనా, పనిచేయవలెననే ఉత్సాహమూ, అందుకు కావలసిన పరిశ్రమా యోగ్యతా వారిలో ఉన్నాయి. తెలుగు వారి చరిత్రను సాధికారంగా, సమగ్రంగా, జాతీయ దృక్పథంతో పునర్నిర్మించవలసిన మహాయజ్ఞ నిర్వహణం ఒకరితో అయ్యేదికాదు."

"దేశ చరిత్ర సంబంధి పాఠ్యపుస్తకాలు చాలా అవ్యవస్థితంగా ఉన్నాయి. ముందుగా వాటిని చక్క దిద్దాలి. తెలుగుదేశంలో అకాడమీలు ఇన్ని ఉన్నాయి. అవి పని చేయవలసిన తీరు ఇదా! ఎంత పనిచేయవచ్చు!" అని శివరావుగారు బాధపడతారు. వినువున్న వాళ్ళదగ్గరైతే వినుక్కుంటారు.

గొప్ప చరిత్రకారులకు అశ్రద్ధ. చిన్న చరిత్రకారుల ఆశక్తత. విశ్వ విద్యాలయాల ఉపేక్ష. ప్రభుత్వ మంత్రుల నడమంత్రపు రాజకీయాలు. తెలుగువారి చరిత్రలోకి ఎక్కకుండా మరుగుపడిపోయిన తెలుగువారి చరిత్రాంశాలు క్రమ క్రమంగా రూపుమాసిపోతున్నవి."

విస్తృతాంధ్రం — విశాలాంధ్రం గురించి ఆయన ఆవేదన ఇది.

—అక్కిరాజు రమాపతిరావు

MA

The reference is to Sri Venkatarangaiya of AP Archives